గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

రిట్ పిటిషన్ నెంబరు.74/2015

ఉత్తర్వు:

ప్రకాశం జిల్లా, కందుకూర్ గ్రామం మరియు మండలం, పిటిషనరు యొక్క చౌక ధరల దుకాణం నెంబరు.24(3ఎ) గల, స్వాధీనం, మరియు 5వ ప్రతివాది, ఎన్ ఫోర్స్ మెంట్ డెప్యూటీ తశీల్దార్, ద్వారా అత్యవసర సరకులకు స్వాధీనతను మరియు సరకుల విడుదల కొరకు ఏ ఉత్తర్వు జారీ చేయని రెండవ ప్రతివాది యొక్క చర్యకు మాండమస్ రిట్ ను కోరుతూ రిట్ పిటిషన్ను దాఖలు చేయబడినది.

ప్రకాశం జిల్లా, కందుకూర్ గ్రామం మరియు మండలంలోని దుకాణం నెం.24 (3-ఎ) కు తాను క్రమబద్ధమైన చౌక ధరల దుకాణాదారుడనని, మరియు 2009 సంవత్సరం నుండి తాను క్రమబద్ధీకరించబడిన చౌక ధరల దుకాణ దారునిగా నియమించబడినాడనునది పిటిషనరు యొక్క వ్యాజ్యము.పిటిషనరు లేని సమయంలో, తేది.22-12-2014.న ఎన్ ఫోర్స్ మెంట్ డెప్యూటీ తాసిల్ధారు, సోదా నిర్వహించినట్లు మరియు తన దుకాణంలో అందుబాటులో ఉన్న పంచదార నిలువను, పంచనామా ముసుగులో స్వాధీనం చేసుకొనెను మరియు కలెక్టర్, (సి.ఎస్) ముందు, సెక్షన్6-ఏ చర్యలు చేపట్టెను.ఆ తరువాత, దుకాణం నుండి స్వాధీనం చేసుకున్న పంచదారను విడుదల కోరుతూ, తేది.28-12-2014న రెండవ ప్రతివాది సమక్షమున, ఆయన ఒక పిటిషను దాఖలు చేసేను, కానీ ఏ ఉత్తర్వులు జారీ చేయబడలేదు.ఈ మధ్య కాలంలో,సరకు సరఫరా కొరకు పిటిషనరు డబ్బు చెల్లించినప్పటికీ,ప్రతివాదులు మూడు మరియు నాలుగులు, పిటిషనరుకు సరకు సరఫరా నిలుపుదల చేసెను.అయితే పిటిషనర్ స్టాక్స్ సరఫరా కొరకు డబ్బు మొత్తమును చెల్లించాడు చౌక ధరల దుకాణానికి పిటిషనరు యొక్క అధీకృతము

ఇంకనూ చెల్లదగినది మరియు కొనసాగుతూ ఉన్నదని, ఇంకనూ పేర్కొబడినది.దీని వలననే బాధితుడై, ప్రస్తుత రిట్ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలైనది.

ఇరు కక్షిదారుల వాదనలు వినినాము.

చౌక ధరల దుకాణానికి పిటిషనరు యొక్క అధీకృతము చెల్లదగినది మరియు కొనసాగుతూ ఉన్నదని పేర్కొనుట వలన, ప్రతివాదులు 3 మరియు 4లు, పిటిషనరు యొక్క చౌక ధరల దుకాణం యొక్క అధీకృతము చెల్లదగినది మరియు కొనసాగుతూ వున్నంత వరకు పిటిషనరుకు సరకు సరఫరా చేయవలెనని ఆదేశింపబడినారు.

పై ఆదేశముతో, రిట్ పిటిషను పరిష్కరించబడినది. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు. ఆక్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో వున్నట్లయితే అవి ముగించబడినవి.

న్యాయమూర్తి ఎ.రాజ శేఖర్ రెడ్డి

**తేదీ**: 07-01-2015